




మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

ఆదివారం 19 జూలై 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2







## ఘనంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు













భానుపురి/సూర్యాపేట టౌన్

మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అన్నదానాలు, అల్పాహార పంపిణీ, కేక్ కటింగ్, పండ్ల పంపిణీ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల స్రవంతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కళ్లేపల్లి మహేశ్వరి దశరథ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ నిర్వహించగా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జగదీశ్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.60 ఫీట్ రోడ్డులో బొలిశెట్టి మధు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.48వ వార్డు కూరగాయల మార్కెట్‌లో మార్కెట్ అధ్యక్షుడు కాల్ రామ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. 27వ వార్డులో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కక్కిరేణి నాగయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. పల్స వెంకన్న, శబరి, కక్కిరేణి సత్యనారాయణ, రాపర్తి శ్రీను, మోహినుద్దీన్, రాపర్తి సైదులు, కక్కిరేణి ఆనంద్, తండు పరశురాం, రాపర్తి రవి, పిల్లలమర్రి రాజు, రాపర్తి రాము, బట్టు సైదులు, ఇండ్ల సురేష్, బైరు సాయి, రాపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు. 22వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మోత్కూరు సందీప్ ఆధ్వర్యంలో వార్డు ప్రజల మధ్యకేక్ కటింగ్ నిర్వహించారు.బిఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తలమల్ల హసేన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గోవులకు పండ్లు తినిపించి జగదీష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు. బీఆర్ఎస్ నాయకుడు పల్స వెంకన్న ఆధ్వర్యంలో అపూర్వ బధిరుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీతో పాటు 9వ వార్డులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జగదీశ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.






## ఘనంగా మాజి మంత్రి , శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు



భానుపురి/సూర్యాపేట టౌన్

మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా సూర్యాపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జగదీశ్వర్ రెడ్డి నిండు నూరెళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం స్థానిక కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద సవరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మరియు దురాజ్పల్లి వివేకానంద వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, , మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, గండూరి క్రపాకర్, మాజి కౌన్సిలర్ భాష,బత్తుల రమేష్ , కౌన్సిలర్ లు తహిర్ బిన్ మన్సూర్, దంతాల సాయి ప్రియ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 60 ఏళ్ల సమస్యలకు పరిష్కారం చూపిన జననాయకుడు జగదీష్ రెడ్డి

**- 60 ఫీట్ల రోడ్లో ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొలిశెట్టి మధు, అంతటి విజయ్**



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లాలో 60 ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యకు పరిష్కారం చూపిన జననాయకుడు మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అని బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బొలిశెట్టి మధు, అంతటి విజయ్ కుమార్ లు అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్లో కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యపేట జిల్లా కేంద్రంలో మూసి మురికినీటిని తాగుతున్న ప్రజలకు స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీటిని అందించిన ఘనత మాజీ మంత్రి జగదీష్ రెడ్డిదే అన్నారు. ఉన్నత విద్య కలగానే మారిన తరుణంలో సూర్యాపేటను జిల్లా చేయడంతో పాటు మెడికల్ కళాశాలను తీసుకువచ్చి నిరుపేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేశారన్నారు. చెప్పుకుంటూ పోతే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని వాటన్నింటిని గమనించిన ప్రజలు మూడోసారి ఆదరించి హ్యాట్రిక్ విజయాన్ని అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ట్రైసన్ శ్రీనివాస్, షేక్ రియాజ్, రౌతు రవీందర్ రావు, బచ్చు జగన్, చెరుకు వెంకన్న, భూపతి కార్తీక్ తదితరులు ఉన్నారు.

# బండరామారం ZPHS లో ఐదుగురు ఉపాధ్యాయుల సస్పెన్షన్

**-విధుల్లో నిర్లక్ష్యంపై జిల్లా యంత్రాంగం కొరడా**

భానుపురి/బండరామారం.

సూర్యాపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, కొందరు ఉపాధ్యాయుల బాధ్యతారాహిత్యం ప్రభుత్వ ఆశయాలకు గండి కొడుతోంది. విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించినందుకు గానూ బండరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS) హెడ్‌మాస్టర్‌తో పాటు నలుగురు ఉపాధ్యాయులను జిల్లా యంత్రాంగం సస్పెండ్ చేసింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది.

**-జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై కలెక్టర్, DEO సీరియస్**

ఈ విద్యాసంవత్సరంలో పాఠశాలలో ఒక్క కొత్త అడ్మిషన్ కూడా నమోదు కాకపోవడం (జీరో ఎన్‌రోల్‌మెంట్) పై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి (DEO) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు లోతుగా విచారణ జరపగా షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ స్కూల్లో చదివే విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపేలా ఈ ఉపాధ్యాయులే వెనకుండి నడిపించినట్లు ఆరోపణలు వచ్చాయి. తాము పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాల పట్ల ప్రజల్లో చులకన భావం ఏర్పడేలా, పాఠశాల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వీరు తప్పుడు ప్రచారం చేసినట్లు విచారణలో ప్రాథమికంగా నిరూపితమైంది.

సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడం, అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరడంతో పాటు పాఠశాల రికార్డుల నిర్వహణలో తీవ్ర లోపాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఉన్నతాధికారులు సమయానుకూలంగా జారీ చేసిన ఆదేశాలను, నిబంధనలను వీరు పూర్తిగా బేఖాతరు చేసినట్లు తేలింది.




**-"విద్యార్థుల భవిష్యత్తుతో రాజీపడబోం"**

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే మా ప్రధాన లక్ష్యం. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేలా ప్రవర్తించే ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బండరామారం ఘటనపై ప్రస్తుతం పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది. బాధ్యులపై తదుపరి కఠిన చర్యలు ఉంటాయి.జిల్లా కలెక్టర్ ఈ సస్పెన్షన్ వేటుతోనైనా ప్రభుత్వ పాఠశాలల్లో జవాబుదారీతనం పెరుగుతుందని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఈ చర్య ద్వారా స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు.

# వర్షపు ప్రతి నీటి చుక్కను భద్రపరచడం ప్రతి ఒక్కరి బాధ్యత

- మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

-జి ఆర్ వివేక వాణి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన

భానుపురి/సూర్యాపేట టౌన్


వర్షపు నీటి సంరక్షణ ద్వారా భూగర్భ జలాలను పరిరక్షించడంతో పాటు భావితరాలకు నీటి భద్రత కల్పించవచ్చని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. నీటి సంరక్షణపై చిన్నారుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పునకు దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "క్యాచ్ ది రైన్ -- సేవ్ వాటర్" అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం సూర్యాపేటలోని జీఆర్ వివేకావాణి పాఠశాలలో వర్షపు నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు చిత్రలేఖన (డ్రాయింగ్), ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ కమిషనర్ సి. హెచ్. హనుమంత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడుతూ, వర్షాకాలం లో కురిసే ప్రతి చుక్క నీటిని సద్వినియోగం చేసుకోవడం నేటి అవసరమని అన్నారు. ప్రతి ఇంటి వద్ద, విద్యాసంస్థల్లో, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయా ల్లో వర్షపు నీటి ఇంకుడు గుంతలు (రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్స్) ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలను పునరుద్ధరించవచ్చని తెలిపారు. నీటి సంరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందితే ఆ అవగాహన కుటుంబాలకు, సమాజానికి విస్తరిస్తుందని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన డ్రాయింగ్, ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరినీ ప్రోత్సహిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుడిమళ్ల



సంతోష్ శర్మ, ప్రిన్సిపాల్ స్వప్న, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, 47వ వార్డు కౌన్సిలర్ కుమ్మరికుంట్ల వేణు, 33వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, పర్యావరణ ఇంజనీర్ శివప్రసాద్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ అఖిల్, వార్డు అధికారి రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో "ప్రతి చుక్కా అమూల్య మైనదే... వర్షపు నీటిని ఒడిసిపట్టి భవిష్యత్తును భద్రపరుచుకుందాం" అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు.

## సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయండి

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేట పట్టణంలోని రవి మహల్ లో ఈనెల 19 ఆదివారం జరుగు సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవి మహల్ లో జరుగు పట్టణ ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ తో పాటు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు విచ్చేస్తున్నందున సూర్యాపేట పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఇటీవల సూర్యాపేటలో జరుగుతున్న కొన్ని సంఘటనలను పెద్దల సమక్షంలో పరిష్కరించుకుందామని, సూర్యాపేట జిల్లాకు విచ్చేయుచున్న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణకు ఘనంగా స్వాగతం పలికి మన సంఘీభావం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బండారు రాజా, మా శెట్టి అనంత రాములు, బొమ్మిడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతి భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యులదే కీలక పాత్ర

భానుపురి/సూర్యాపేట టౌన్




జాతి భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక భూమికయని చందనా గ్రూపు విద్యాసంస్థల చైర్మన్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్ బీఈడీ, డి ఈ డి శిక్షణ బోధకులను ఉద్దేశించి ప్రసంగించారు. శనివారం ఉదయం సూర్యాపేట శివారు చందన బీఈడీ కళాశాలలో వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ జి శ్రవణ్ కుమార్ సభా అధ్యక్షతన ముందుగా జ్యోతి ప్రజ్వలనతో సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న యాజమాన్య డైరెక్టర్ కే మధుసూదన్ రెడ్డి, విద్యా సలహాదారు, ఉత్తమ ఉపాధ్యాయులు గుండా రమేష్, మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, శిక్షణకు కోర్సు తీసుకున్న ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను భవిష్యత్ తరాల వారికి అందించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి వీరయ్య, డి రవికుమార్, అనిత, ఆనందిత, నర్సింగు బోధన అధ్యాపకులు పాల్గొనగా, తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను అలరించాయి.

# సూర్యాపేట లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం నాడు సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా నియమించబడిన వెలుగు వెంకన్న రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులకు పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి గత మూడు సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు తక్కువగా వచ్చాయని, మండలాల్లో సాధించిన ఓట్లతో పోలిస్తే సూర్యాపేటలో ఓట్లు తక్కువగా వస్తున్నాయని, కాబట్టి ఈసారి సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికలలో అత్యధికంగా ఓట్లు పడేవిధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఇప్పటినుంచే వ్యూహరచన చేయాలని అన్నారు. సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్నకు పట్టణ అధ్యక్షుడు పదవి రావడం కాంగ్రెస్ పార్టీకి బలాన్ని ఇస్తుందని ఆయన నాయకత్వంలో సూర్యాపేటలో బ్రహ్మాం డమైన మెజార్టీ సాధించాలని అన్నారు. పట్టణం లో ప్రతి వార్డులో కూడా



కమిటీలు వేయాలని పట్టణ అధ్యక్షులుకు సూచించారు. వెలుగు వెంకన్న వివాదరహితుడని, అంకితభావం తో పనిచేసే నాయకుడని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాటా ్లడుతూ మున్సిపల్ ఎన్నికలలో సూర్యాపేటలో నాయకులు కలిసి మెలిసి పనిచేయడం వలన కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, పార్టి లో వర్గపోరు వల్లనే ఎమ్మెల్యేగా జగదీశ్ రెడ్డి గెలవడం జరిగిం దని అంతేతప్ప బిఆర్ఎస్ పార్టీకి బలం లేదని అన్నారు. ఈసారి నాయకులందరూ ఏకమై ఎమ్మె ల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా గట్టిగా ప్రయత్నం చేయాలని సూర్యాపేటను కాంగ్రెస్‌పార్టీ కంచుకోటగా తయారు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న,రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రమణా రెడ్డి, నేరెళ్ళ మధు, బెల్లంకొండ శ్రీరాములు, బం టు చొక్కయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్ లు జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీని వాస్, పిల్లల రమేష్ నాయుడు, ఫారూక్, పాలగాని కృష్ణ, నాయకులు నిమ్మల వెంకన్న, దొంతిరెడ్డి సైదిరెడ్డి, వల్దాసు దేవేందర్, ధర్మా నాయక్ , రంగారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి విద్యాశాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజున కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్ధనలు చేసిన పాస్టర్స్





-కేక్‌కట్ చేసీ స్వీట్స్ పంచిన బిషప్ దుర్గం ప్రభాకర్

-పాస్టర్ సి. హెచ్. శ్యాంప్రసాద్

భానుపురి/సూర్యాపేట రూరల్

సూర్యాపేట మండల కేంద్రం కేసారం గ్రామంలోని బేతెస్థ సువార్త ప్రార్ధన మందిరంలో తెలంగాణ మాజీ తొలి విద్యాశాఖ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ కేసారం బేతెస్థ సువార్త చర్చి లో ప్రత్యేక ప్రార్ధనలు చేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టినారు. అనంతరం వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా సూర్యుడు, ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు, ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిన నాయకులు,అభివృద్దె లక్ష్యం గా రాష్ట్ర ప్రగతి లో సూర్యాపేట ను తనదైన శైలిలో ముందుకు తీసుకెళ్ళి సూర్యాపేట క్రైస్తవులకు 77 సంవత్సరాల ఆకాంక్షను నెరవేర్చి, క్రైస్తవ భవన్ కు 20 గుంటలు స్థలం కేటాయించి, సమాధుల తోటకు 4 ఎకరాల భూమి నీ ఇచ్చి 50 లక్షలతో ప్రహరీ గోడ, బాత్ రూమ్స్ నిర్మాణం చేసి ఇచ్చి, 35 చర్చి లకు 1.50 ఒక కోటి యాభై లక్షలు కేటాయించి ఇచ్చి ,క్రైస్తవ అభివృద్ధికికృషి చేసిన ఒకే ఒక్కడు, మాట ఇస్తే వెనుతిరుగని మనసున్న మహారాజుమన ప్రియతమా నాయకులు అనీ వారి నాయకత్వం లో అన్నీ వర్గాలకు ఎంతో మేలుజరి గిందనీ,మత సామరస్యతను కాపాడి హిందూ, ముస్లిం, క్రైస్తవులకు సమూచిత స్థానం కల్పించి భారత రాజ్యాంగం లోని సెక్యులర్ పదానికి అర్థం చెప్పిన గొప్పనాయకుడని యేసుక్రీస్తు దయ, కరుణ,వారికి మంచి ఆయురారోగ్యలు కలిగిం చాలని సూర్యాపేట నియోజకవర్గ క్రైస్తవ పాస్టర్స్ వారికోరకు ప్రత్యేక ప్రార్ధన చేసి వారిని దీవించినారు. ఈ కార్యక్రమం లో బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, చింత మనిషే, సూర్యాపేట నియోజ కవర్గ పాస్టర్స్ పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కోహెన్స్ (సువెన్) ఫార్మ పై చర్యలు చేపట్టాలి

-జనవాసాలకు దూరంగా ఫార్మను తరలించాలి....

-సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్....

భానుపురి/సూర్యాపేట టౌన్




ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కోహెన్స్ (సువెన్) ఫార్మా పై కలెక్టర్ చర్యలు చేపట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ధర్మ బిక్షం భవనంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో 5,6 18 వార్డులకు విస్తరించి ఉన్న వస్త్ర తండా, దాసాయిగూడెం, దురాజ్పల్లి, శాంతినగర్ ఆ ప్రాంతవాసులు కోహెన్స్ (సువెన్) ఫార్మా నుంచి వచ్చే కలుషితమైన నీటిని విడుదల చేయటం వల్ల భూగర్భ జలాలన్నీ కలుషితం చేసి ఆ నీరు నుంచి వచ్చే విషవాయువులతో వచ్చే దుర్వాసన వల్ల పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్ధుల ప్రాణాలతో చెలగాటమాడుతూ వారు అనారోగ్యానికి గురవుతున్న పట్టించుకోకుండా ఫార్మ కంపెనీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సి ఎస్ ఆర్ (CSR )నిధులు ఉన్నప్పటికీ ప్రజల అభివృద్ధి కేటాయించకుండా దుర్వినియోగం చేస్తున్నారని ఆయన అన్నారు. అక్కడి రైతులు పంటలు పండించినప్పటికీ ఈ కలుషిత నీరు వల్ల పంటలు నష్టం జరుగుతుందని ఆ రైతులను కూలీలుగా మార్చే వారి ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ఈ ఫార్మని ఇక్కడ లేకుండా దూర ప్రాంతానికి తరలించాలని ఆయన కోరారు. కలెక్టర్ ఈ ఫార్మా పై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వారికి వెంటనే సి ఎస్ ఆర్ (CSR) నిధుల నుండి హెల్త్ క్యాంపులు పెట్టించాలని, అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి వారికి ఆర్థిక సహకారం అందించాలని, పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి అనారోగ్యంతో చనిపోయిన వారికి ఆర్థిక సాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్ , కప్పల రాము, బుల్లెదు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# పోలీసులు బాధితులకు అండగా ఉండాలి

- శాంతిభద్రతల రక్షణ, ప్రజల భద్రతలో పటిష్టంగా పని చేయాలి.

- నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి.

భానుపురి /సూర్యాపేట టౌన్

పోలీస్ సిబ్బందిలో పరస్పర సమన్వయం, సమయపాలన, శారీరక దారుఢ్యం (ఫిట్నెస్) పెంపొందించడం కోసమే ప్రతి శనివారం వారాంతపు పోలీసు పరేడ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కవాతు నందు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల, సూర్యాపేట పట్టణ పీస్ సిబ్బంది, సూర్యాపేట రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న పీస్ ల సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల భద్రత, రక్షణలో పటిష్టంగా పని చేయాలి, బాధితులకు అండగా ఉండాలని అన్నారు. నేరాలకు పాల్పడే వారిపట్ల, ప్రజలను ఇబ్బందులకు గురి చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. విధి



నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ సిబ్బందికి ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచిం చారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమం కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఎస్పీ గారు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఒత్తిడితో కూడిన



విధుల్లో శారీరక, మానసిక ఉల్లాసం కోసం ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరసింహ చారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, నారాయణ రాజు, సిఐ లు వెంకటయ్య, రాజశేఖర్, ఆర్ఎస్ఐలు, ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.